

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం
7 ఏప్రిల్
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

## బొల్లాపల్లిలో పెట్రేగి పోతున్న

# బియ్యం మాఫియా..!





- అన్నీ తెలిసినా నిద్రావస్థ వీడని పౌరసరఫరాల శాఖ
- వినుకొండ గోడౌన్ నుంచి కనుమల
- చెరువుకు వెళ్లాల్సిన 40 క్వింటాళ్ల బియ్యం అదృశ్యం.?
- కంచే చేను మేస్తే కనిపెట్టేవారెవరు?
- లబ్ధిదారులకు ఇవ్వాల్సిన బియ్యం దారిమళ్లింపు
- రేషన్ షాపుకు వెళ్ళకుండానే బ్లాక్ బ్లాక్ మార్కెట్కు బియ్యం
- సచివాలయ ఉద్యోగి కనుసన్నల్లో...?

**బొల్లాపల్లి మండలంలో రేషన్ బియ్యం మాఫియా పెట్రేగిపోతోంది. పేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యం పక్కదారి మళ్లిస్తున్నారు.నిస్సిగ్గుగా పేదల బియ్యాన్ని దోచేసి జేబులు నింపుకుంటున్న ఘనులు రోజు రోజుకి పెరిగిపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బియ్యం మాఫియా పై ఉక్కు పాదం మోపుతామని చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయి. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ ద్వితీయ నాయకులు యదేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా చేసి పేదల సొమ్మును ఎడాపెడా దోచేశారు. నాటి వైసిపి ప్రభుత్వం బియ్యం మాఫియా పై చర్యలు తీసుకోకపోవడంతో ఇది ఒక అంటూ వ్యాధిలా వ్యాపించి తెదేపా నాయకులకు సోకింది. వైకాపా నేతలను ఏమాత్రం తీసిపోరాదే విధంగా వీళ్ళు కూడా బియ్యం మాఫియాగా మరి దోపిడీకి ద్వారాలు తీశారు. బియ్యం మాఫియా ఏమాత్రం అరికట్టలేకపోతున్నారు. ఈ బియ్యం మాఫియా వెనుక కొంతమంది సివిల్ సప్లై అధికారులు, వక్రమార్గంలో తరలించేటప్పుడు పోలీసులు మాఫియాకు అండగా ఉంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నారు. వినుకొండ పట్టణం లోని గోదాము నుండి బొల్లాపల్లి మండలం కనుమల చెరువుకు. చేరుకోవాల్సిన 40 క్వింటాళ్ల బియ్యం మార్గమధ్యలో అదృశ్యం కావడం ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. ఇంత జరుగుతున్నా పౌరసరఫరాల శాఖ అధికారులు ఏం చేస్తున్నట్లు? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. పౌరసరఫరాల అధికారులు కంచె చేను మేసిందనే సందంగా వ్యవహరించారు. వారి కను సన్నల్లోనే ఈ ప్రాంతంలో బియ్యం మాఫియా అడ్డుగోలుగా వ్యవహరిస్తోంది..**

**- వినుకొండ మేజర్ న్యూస్**

పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం అక్రమార్కుల బొజ్జలు నింపుతున్నాయి. రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబాలకు కాస్త ఆసరాగా ఉంటాయనుకుంటే పెద్దలకు కాసులు కురిపిస్తున్నాయి. రేషన్ బియ్యం దందాను ఎవ్వరూ అరికట్టలేని పరిస్థితి నెలకొంది. 'రుచిమరిగిన కోడి వరిమళ్ల దారి పట్టిందన్న' చందంగా అక్రమార్కులు ఈ వ్యాపారాన్ని విడిచిపెట్టలేక కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. అక్రమాలను అరికట్టేందుకు అధికారులు ఎన్ని నిబంధనలు, చర్యలు చేపట్టినా కొత్త కొత్త ఆలోచనలతో తమ పని పూర్తి చేసుకుంటున్నారు. కంచె చేను మేస్తే కాదనే వారెవరు?పాలకులే ఇది సహజ మనుకుంటే ప్రశ్నించే దెవరికి? అన్న చందంగా వినుకొండ సివిల్ సప్లై అధికారులవైఖరి స్పష్టం అవుతుంది. గత ప్రభుత్వం హయాంలో ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం నల్ల బజారుకు చేరుకుంటుందని నానా యాగి చేసిన ప్రస్తుత పాలకులు అదే రేషన్ బియ్యాన్ని యదేచ్ఛగా పట్టపగలే నల్ల బజారుకుతరలిస్తూ ఉంటే చూసి చూడనట్లు నటిస్తున్నారు. పేదలకు అన్యాయం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు తరలించి పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం ఆచరణలో అక్కడికి చేరకుండానే మార్గ మధ్యలోనే నల్లబజారుకు యదేచ్ఛగా చేరుకుంటున్నాయి. తాజాగా శుక్రవారం జరిగిన ఈ సంఘటనలో వినుకొండ పట్టణంలోని గోదామునుండి సరుకు నేరుగా బొల్లాపల్లి మండలం కనుమలు చెరువు గ్రామానికి చేరుకోవాల్సి ఉంది. అయితే అక్కడికి చేరకుండానే మార్గమధ్యంలో సరుకు మాయమైంది . దాదాపు 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పక్కదారి పడుతుండటంతోకొందరు కాపు కాసి పట్టుకునేందుకు ప్రయత్నించారు. వారీ నుండి తప్పించుకునే ప్రయత్నంలో వారి కన్నుకు కప్పేందుకు నాన తంటాలు పడ్డారు. గోదాము నుండి సరుకు నింపుకున్న ఆటో వాహనము పిచ్చుకల పాలెం, చిన్నకంచెర్ల గ్రామాల వైపు పరుగులు తీసింది. చుట్టూ తిరిగి మరలా వినుకొండకు చేరుకొని అటు నుండి బ్రాహ్మణపల్లిగ్రామంలోని రైస్ మిల్లుకు బియ్యం మూటలను తరలించి నిలువ చేశారు. గ్రామానికి చేర్చవలసిన బియ్యం లోడుబ్రాహ్మణపల్లి మిల్లుకు ఎందుకు తరలించారో అధికారులకు తెలియాలి. ఈ లోడు తరలించే క్రమంలో బాధ్యత గల అధికారి కూడా ఆ వాహనాల్లోనే ఉన్నట్లు తెలుస్తుంది. గత కొన్ని నెలలుగా సదరు రేషన్ షాపుకు ఇన్చార్జిగావ్యవహరిస్తున్న గ్రామ సచివాలయ అధికారి కనుసన్నల్లో బియ్యం దారిమళ్లించినట్లుగా స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా తమ గ్రామానికి రావలసిన బియ్యం లోడు రాకపోవడంతో పాటు అది ఇతర ప్రాంతాలకు తరలించినట్లు తెలుసుకున్న కనుమాల చెరువు గ్రామానికి చెందిన పలువురు ఈ విషయమై సివిల్ సప్లై మరియు రెవిన్యూ అధికారులకు చరవాణి ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ వారు స్పందించకపోవడం అనుమానంగా ఉన్నది. దీనిబట్టి సంబంధిత అధికారులకు తెలిసే బియ్యం లోడు బ్లాక్ మార్కెట్కు తరలిపోతుందని స్పష్టమవుతుంది. ఈ సంఘటన పట్ల ఉన్నత ఉన్నతాధికారులు తక్షణం స్పందించి విచారణ జరిపిస్తే దొంగలు దొరుకుతారూ అనడంలో సందేహం లేదు. పాలకవర్గాలు సైతం ఈ సంఘటనపై స్పందించాల్సిన అవసరం ఉంది. సదరు రేషన్ షాపు పరిధిలోని లబ్ధిదారులను నేరుగా తమ ఇళ్ల వద్ద విచారిస్తే ఎన్ని నెలలుగా ఈ తంతు నడుస్తోంది.. సదరు బియ్యం లబ్దిదారులకు ఇవ్వకుండాఎటుపోతున్నాయన్నది తేలుతుందని గ్రామస్థులు భావిస్తున్నారు.



# బెల్టు తీయరా..!



- గ్రామాల్లో మందేసి చిందేస్తున్న మద్యం ప్రియులు
- ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది చేతి వాటం
- ద్వితీయ శ్రేణి కూటమిన్ ఇతర హస్తం?
- ఎమ్మెల్యేలకు చెబుతామంటూ షాపుల నిర్వాహకులు బెదిరింపులు

3 లో

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఊరు వాడ అనే తేడా లేకుండా అన్ని గ్రామాల్లో మద్యం బెల్టు షాపులు విచ్చలవిడిగా వెలిశాయి. కూటమి ప్రభుత్వం హెచ్చరిస్తున్నా అధికార పార్టీలోని కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు బరితెగించి విచ్చలవిడిగా బెల్టు షాపులు నడుపుతున్నాడు. దీంతో ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా దొరుకుతోంది. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయి. వీటిని కంట్రోల్ చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు చేష్టలుడిగి చేతులెత్తేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఇటీవల బార్ల యాజమాన్యం తమ బార్లకు తాళాలు వేసి ఎక్సైజ్ అధికారులకు అప్పగించిన విషయం సంచలనంగా మద్యం షాపులు, బెల్ట్ షాపులు అందరువాకులు బార్లను మించి ఏర్పాట్లు చేసి మందు అమ్మడం వల్ల తమ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని తీవ్ర ఆరోపణలు చేశారు.గుంటూరు జిల్లాలో గుంటూరు, పొన్నూరు, తెనాలి, మంగళగిరి మండలాల్లోని మండల కేంద్రాల్లో ఉన్న మద్యం షాపులు బార్లను తలపించేలా జోరుగా నడుస్తున్నాయి. బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా దోపిడీ జరుగుతోంది. ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది అధికారులు, యదేచ్ఛగా మద్యం షాపుల నిర్వాహకుల నుండి నెలవార లంచాలు గుంజుతున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో మద్యం షాపులు కన్నా ముందే తెల్లవారుజామునే బెల్ట్ షాపుల ద్వారాలు తెరుచుకుంటున్నాయి. దీంతో ఉదయాన్నే మద్యం ప్రియులు మందేసి చిందేస్తున్నారు. బెల్ట్ షాపులను కంట్రోల్ చేయాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఎమ్మార్పీ రేటు కన్నా క్వార్టర్ బాటిల్ పై రూ.25 నుంచి రూ.30 అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. టిఫిన్ సెంటర్లు, షాపుల్లో కూడా మద్యం దొరుకుతుందంటే ఇక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుసుకోవచ్చు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేసి చూడాలి..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

## రామరాజ్య స్థాపన దిశగా కూటమి ప్రభుత్వం

**జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



**గుంటూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో కూటమి ప్రభుత్వం రామరాజ్య స్థాపన దిశగా ముందుకు సాగుతుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. 15 వ డివిజన్ జనసేన అధ్యక్షులు రాతంశెట్టి జగన్ ఆధ్వర్యంలో ఐ పీ డీ కాలనీలో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ చలివేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ సంకూరి శ్రీనుతో కలిసి అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఆకలితో వచ్చిన ఎంతోమందికి అన్నం పెట్టిన డొక్కా సీతమ్మ పేరుతో సేవా కార్యక్రమాలు చేయటం ఎంతో ముదావహం అన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసైనికులు చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో సహాయ పడుతున్నాయన్నారు. కార్పొరేటర్ సంకూరి శ్రీను మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని, అయన బాటలో నడవటం గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో సూరే శ్రీను, మహేష్, యన్ శ్రీను , సరోజినీ, మంత్రి లోకేష్ కూటమి నేతలు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు ఉదయం నుంచే రామాలయాలకు వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవం సందర్భంగా అన్ని అన్ని రామాలయాలను సుందరంగా అలంకరించడం జరిగింది. కొన్ని రామాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వాహకులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోహిని భస్మాసుర నృత్యంతో అలరించిన తేజస్విని ప్రఖ్య



**తెనాలి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర టూరిజం ఛైర్మెన్ నూకసాని బాలాజీ యాదవ్ స్వగ్రామం ప్రకాశం జిల్లా బింగినపల్లి గ్రామంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో తెనాలికి చెందిన కుమారి ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య తన నృత్యంతో ఆహుతులను ఆకట్టుకుంది. రాష్ట్ర టూరిజం చైర్మెన్ బాలాజీ యాదవ్ నిర్వహణలో ఆయన స్వగ్రామంలో శనివారం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో తేజస్విని మోహిని భస్మాసుర కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్నారు. అనంతరం తేజస్విని ప్రఖ్య ను టూరిజం చైర్మెన్ బాలాజీ యాదవ్ సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ హై కోర్ట్ జడ్జి డాక్టర్ మన్మధరావు, ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్, డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

# మండల గ్రామాల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** శ్రీరామ జయ రామ జయ జయ రామ నామస్మరణంతో దుగ్గిరాల మండలం లోని గ్రామాలు మారుమోగాయి . ఆదివారం శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో ఉన్న శ్రీరామ మందిరాల వద్ద తాటాకులతో, చలువ పందిళ్లను వేసి ఉత్సవాలు జరిపి స్వామివారి కల్యాణాన్ని వేద పండితుల మంత్రాల నడుమ అత్యంత ఘనంగా నిర్వహించారు .మండలంలోని దుగ్గిరాల గ్రామంలోని డాక్టర్స్ కాలనీ లోను చెన్నకేశవ నగర్ , చిలువూరు, రేవేంద్రపాడు, పెనుమూలి ,ఈమని పెదపాలెం, తుమ్మపూడి , కొండూరు, వీర్లపాలెం తదితర గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రీరాముడు సీతాదేవిని ప్రత్యేకంగా వివిధ రకాల పుష్పాలతో అలంకరించి వేదమంత్రాలు మేళతాళాల మధ్య మంగళ వాయిద్యాలతో కళ్యాణ వేడుకలు ను అత్యంత వైభవంగా జరిపారు. అనంతరం వచ్చిన భక్తులకు పానకం ,వడపప్పు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు ,మహిళలు అధిక సంఖ్యలో శ్రీరాముడు దేవాలయం వద్దకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మండలంలోని అతి పురాతనమైన వీర్లపాలెం రామాలయంలో స్థూపాకారం స్తంభం పై ఉన్న సీతారాములను భక్తులు దర్శించుకుని కళ్యాణాన్ని తిలకించారు. పలు గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా డాక్టర్స్ కాలనీలో. అన్న సంతర్పణ జరిపారు. నవమి పండుగ కావడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# ఘనంగా బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం





**గుంటూరు మేజర్ న్యూస్ :** బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, నాలుగో మండల అధ్యక్షులు వక్కలగడ్డ తిరుమల రావు ఆధ్వర్యంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. అరండల్ పేట రెండో లైన్లోని బిజెపి సీనియర్ నాయకులు కీడాంబి దేవరాజన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవరాజన్ మాట్లాడుతూ బిజెపి మూల సిద్ధాంతం అంత్యోదయ, అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందిస్తూ వరుసగా భారత ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారని కొనియాడారు. దీనిలో భాగంగానే వక్ఫ్ బోర్డ్ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిందని తెలిపారు. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత ముస్లిం సమాజంలోని అన్ని తరగతుల పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందజేయ గలుగుతామని తెలిపారు. కొంతమంది గుప్పెట్లో ఉన్న బోర్డు ఆస్తులను విడిపించి పేదలకు న్యాయం చేసేవరకు బిజెపి విప్లవాత్మ కమైన నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ కన్వీనర్ పాలపాటి రవికుమార్, రాష్ట్ర మీడియా కోకన్వీనర్ వెలగలేటి గంగాధర్, నాలుగవ మండల ప్రధాన కార్యదర్శి పెద్దింటి శ్రీకృష్ణ చైతన్య, నాలుగవ మండల మాజీ అధ్యక్షులు పెమ్మరాజు సుధాకర్, మంచాల అశోక్ నాగసాయి, చేగు నాగేశ్వరరావు, పద్మనాభుని మంగేశ్వరరావు, చింతపల్లి వెంకట్, అట్లూరి ధనుంజయ్, మురికిపూడి సనత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గిరాలలో..**

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎడ్లపాటి స్వరూప రాణి పార్టీ జెండాను ఆవిష్కరించగా కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించారు. మండల అధ్యక్షులు పసుపులేటి గణేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు, కొంగర జోగేంద్ర ప్రసాద్ ల ఆధ్వర్యంలో సూపర్ బజార్ సెంటర్లో పార్టీ జెండాను ఆవిష్కరించిన తదనంతరం ఎడ్లపాటి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పంచమర్తి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశం ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తుందన్నారు .కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొంగర జోగేంద్ర ప్రసాద్, చుండూరు ఉమామహేశ్వరరావు ,కే. రవీంద్రరావు, సిద్దయ్య నాయుడు, సైమన్ కిషోర్, శ్రీనివాస్, కే.కృష్ణ, టి. శ్రీధర్, యార్లగడ్డ కృష్ణకుమారి, వెంకట్రావు, పాటిబండ్ల రాజారావు, నరసింహ రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**తెనాలిలో..**

**తెనాలి, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు తెనాలిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెనాలి రూరల్ మండల పరిధిలోని అంగలకుదురు, కొలకలూరు, నందివెలుగు గుడివాడ, సంఘంజాగర్లమూడి తదితర గ్రామాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కటారి వాసుదేవ నాయుడు, తెనాలి రూరల్ మండల్ ప్రెసిడెంట్ కడియాలు నందకిషోర్, తోటకూర కోటేశ్వరరావు, మనబోతుల వీరయ్య, కాలిశెట్టి రమేష్, అత్తలూరి బ్రహ్మయ్య, తాళ్లూరు వెంకటరావు తదితర సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దనున్న పోలీసు క్వార్టర్స్, చిన్నరావూరు రైల్వే స్టేషన్ వద్ద ఉన్న కూడలిలో స్థాపన దివస్ ప్రముక్ వినయ్ కుమార్ ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ నెల్లూరు జిల్లా ఇంచార్జ్ గాజుల వెంకయ్య నాయుడు, సీనియర్ నాయకులు అడపా సంపత్ రాయుడు, తెనాలి ఒకటో పట్టణ అధ్యక్షులు గోవాడ వెంకట చైతన్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, పార్టీ నాయకులు గాన కళావతి, మంచాల రత్నరాజు, తుమ్మల సాయి, కుశలరాజ్ జైన్, వెంకట్, వెంకటేశ్వరరావు, శికా రవీంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.



# బెల్టు తీయరా.!



- ఉమ్మడి గుంటూరు జిల్లాలో అధికార పార్టీ ప్రతిష్టకు మచ్చ
- ఉమ్మడి గుంటూరు జిల్లాలోగ్రామాల్లో సందు సందుకి మద్యం బెల్టు షాపులు.!
- ఒక్కో గ్రామంలో 2-10 వరకు బెల్ట్ షాపులు
- ఒక్కో క్వాటర్ పై రూ.30 నుంచి. రూ.50అదనంగా వసూలు
- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న జిల్లా ఎక్సైజ్ శాఖ
- బెల్ట్ షాపుల్లో అధికార పార్టీ నేతల హస్తం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్ని మండలాల్లో మద్యం బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ముఖ్యంగా గుంటూరు జిల్లాలోని గుంటూరు పట్టణం, పొన్నూరు, తెనాలి మంగళగిరి నియోజకవర్గాల్లో బెల్ట్ షాపుల నిర్వాహకుల ఆగడాలు అడ్డు అదుపు లేకుండా కొనసాగు తున్నాయి. బెల్ట్ షాపుల వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉందనేది బెల్టు షాపులు నిర్వహిస్తే తాట తిస్తామంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా హెచ్చరించినా అధికార పార్టీ నేతలకు చీమ కుట్టినట్లయినా లేదు. గుంటూరు జిల్లాలో మద్యం, అన్ని బెల్ట్ షాపులు నిర్వహణ వెనుక తెదేపా నాయకుల హస్తముందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు మండల కేంద్రాల్లో ఉన్న మద్యం షాపుల నిర్వాహకులు షాపులను బార్లుగా మార్చేసి యథేచ్ఛగా షాపుల వద్దే మద్యం లూజుగా విక్రయిస్తూ చక్కగా జేబులు నింపుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు. మద్యం షాపుల. నిర్వాహకులు షాపులను బార్లుగా మార్చి అధిక ధరకు మద్యంను లూజుగా షాపుల వద్దే విక్రయిస్తున్న పోలీసులు కానీ, ఎక్సైజ్ అధికారులు కానీ ఆ దరిదాపులకు రావటం లేదు. మద్యం షాపుల నిర్వాహకులు జిల్లా అంతట ప్రతినెల పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు దండిగా లంచాలతో చేతులు తడుపుతున్నారు. దీంతో మా ఇష్టం, మేము చెప్పిందే రేటు.. అంటూ మద్యం షాపుల నిర్వాహకులు పెట్రేగిపోతున్నారు. అదేమంటే కొన్నిచోట్ల షాపులు, బెల్ట్ షాపుల్లో హస్తం ఉన్న అధికార పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు ఎమ్మెల్యేలకు చెబుతామని బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది. ప్రత్తిపాడు, పొన్నూరు నియోజకవర్గంలో ఈ పరిస్థితి ప్రతి చోటా ఉందనే వార్తలు వస్తున్నాయి. ఈ నియోజకవర్గాల్లో ఎక్సైజ్ అధికారులు మద్యం షాపులను తనిఖీ చేసేందుకు రావడానికి కూడా భయపడిపోతున్నట్లు తెలిసింది. సీఎం చంద్రబాబు మద్యం షాపులను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించినా, బెల్ట్ షాపులు తెరిచినా చర్యలు తీసుకుంటామని చేస్తున్న హెచ్చరికలను ఎమ్మెల్యేలు ఏమాత్రం ఖాతరు చేయడం లేదనే విమర్శలు గుంటూరు, పల్నాడు జిల్లా వ్యాప్తంగా వినవస్తున్నాయి. అనేక మండలాల్లోని గ్రామాల్లో మంచినీళ్లు దొరుకుతాయో లేదో తెలియదు కానీ మద్యం మాత్రం బెల్ట్ షాపుల రూపంలో పుష్కలంగా దొరుకుతోంది కొత్త మద్యం పాలసీ వచ్చి షాపులు ఏర్పాటు చేసిన వెంటనే అనేక మండలాల్లో దాదాపు ప్రతి గ్రామంలో బెల్ట్ దుకాణాల లిక్కర్ వ్యాపారం మూడు క్వాటర్లు.. ఆరు ఫుల్లులు అన్నట్లు దర్జాగా కొనసాగుతోంది. పలుచోట్ల గ్రామాల్లోని కిరాణా కొట్లు, టిఫిన్ కొట్లు తదితర మినీ వైన్ షాపులను తలపిస్తుండగా కొన్నిచోట్లయితే ఏకంగా ఇళ్లల్లోనే బెల్ట్ దుకాణాలు పెట్టేసి లిక్కర్ అమ్మకాలు యదేచ్ఛగా సాగిస్తున్నారు. ఉదయం టీ తాగే దగ్గరి నుంచి అర్ధరాత్రి వరకు లిక్కర్ లవర్స్ కి జోరుగా మందు అమ్మకాలు సాగిస్తూ బెల్ట్ షాప్స్ ని నిర్వహిస్తున్నారు. పేరుకే బెల్ట్ షాపులు.. కానీ బార్ షాపులను తలపిస్తున్నాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అక్కడి స్థానికులు. బార్ తరహాలో కొన్ని మద్యం షాపులు, బెల్ట్ షాప్ ల వద్ద సిట్టింగ్ లు ఏర్పాటు చేసి కావాల్సిన స్టఫ్ ని తయారుచేసి ఇస్తునట్లు తెలిసింది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా బెల్ట్ షాపులు నిర్వహించడం కొందరి ఎత్తయితే లిక్కర్ని గ్రామాల్లోని ఇళ్లకు హోమ్ డెలివరీ, సిట్టింగ్ ప్లేసులకు డెలివరీ చేయడం ఇంకొంతమందికి పరపాటిగా మారిందంటున్నారు. పలు గ్రామాల్లో నడుస్తున్న బెల్ట్ దుకాణాలకు కొంతమంది ప్రముఖుల అండదండలు ఉన్నట్లు ఆరోపణలు గుప్పుమంటు న్నాయి. అందుకే గుంటూరు నగరంలోనే సుమారు 100 వరకు బెల్ట్ షాపులు విచ్చలవిడిగా, అనధికారికంగా నడుస్తున్నట్లు తెలిసింది. పోలీస్ , ఎక్సైజ్ స్టేషన్లకు కూతవేటు దూరంలో వున్న సంబంధిత అధికారులు బెల్ట్ నిర్వాహకుల వైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదు. గుంటూరు నగరంలో సందు సందుకి మందు విషయంలో అధికారులపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ బెల్ట్ షాపుల నిర్మాణపై నగరంలో ఉన్న అధికార పార్టీ నేతలపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. గుంటూరు నగరంలో సుమారు 100కు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయంటే ఇక్కడ మద్యం వ్యాపారం ఎట్లా సాగుతుందో చూడొచ్చు. పొన్నూరు నియోజకవర్గంలోని అన్ని మద్యం షాపుల పరిధిలోని గ్రామాల్లో యాభైకి పైగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు 'నేటి దినపత్రిక సూర్య' దృష్టికి వచ్చింది. పల్నాడు జిల్లాలో నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, మాచర్ల, దాచేపల్లి, పిడుగురాళ్ల, పెదకూరపాడు, సత్తెనపల్లి పిడుగురాళ్ళలో వున్న వైన్ షాపుల నిర్వాహకుల నుంచి గ్రామాల్లో బెల్టు షాపుల దందా చేస్తున్న నిర్వాహకులకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఉండడంతోనే అన్ని బెల్ట్ దుకాణాలు పల్లెల్లో వెలిశాయని చెప్తున్నారు మందుబాబులు. ఒక్కో లిక్కర్ బాటిల్ పై రూ.50 అదనంగా, బీర్ బాటిల్ పై రూ.75 వరకు అదనంగా పెంచి అమ్మకాలు జరుపుతూ తాగినోడికి తగినంత.. ఊగి నోళ్ళకి ఊగినంత కిక్ ని లిక్కర్ బాబులకు బెల్ట్ షాపుల నిర్వాహకులు ఇస్తున్నారు. కొన్ని బెల్ట్ షాపుల నిర్వహణలో మహిళలు కూడా ఉండడం విశేషం. ప్రస్తుతం గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ అధికారపార్టీ కూటమినేతలపై పడే అవకాశాలు ఉన్నాయని పలువురు చెప్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్టు దుకాణాలు మద్యం షాపులపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు..

## మేడికొండూరు మండలంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు షేక్ బాషా ఆధ్వర్యంలో ఆదివారం పాలడుగు, వెలవర్తిపాడు గ్రామాలలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది . ఈ యొక్క కార్యక్రమమునకు భారతీయ జనతా పార్టీ తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జండా ఆవిష్కరించినారు.తదనంతరం బ్రహ్మయ్య మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ నాలుగో తారీఖున ఆవిర్భవించి పార్లమెంట్లో ఇద్దరు పార్లమెంటు సభ్యులతో ప్రారంభమైఈనాడు భారతదేశమును సుభిక్షతమైన .పరిపాలన అందించుచున్నది భారతీయ జనతా పార్టీ భారత దేశములో 15 రాష్ట్రములలో సొంతంగా భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసి ఎన్డీఏ కూటమితో ఆరు రాష్ట్రములు అధికారంలో ఉన్నది దేశం మొత్తం మీద 21 రాష్ట్రములో అధికారంలో ఉన్నది అని తెలియజేశారు. కొంతమంది కుహనా రాజకీయ మేధావులు భారతీయ జనతా పార్టీ హిందువుల



పార్టీ అని గగ్గోలు పెడుతున్నారన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం పరిపాలన అందిస్తున్నటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ సమాజము ఏ విధముగా ఉంటే ప్రజలు అభివృద్ధి చెందుతారని భావించారు వారి యొక్క ఆశయాలకు అనుకూలముగా పనిచేస్తున్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఆమత్తి వెంకటరమణ, కొండే పోగు మహా లక్ష్మయ్య, భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఓబీసీ మండల అధ్యక్షుడు దేరంగుల గోవిందరాజు, మండల ట్రెజరీ ఆమతి మణిదీప్, సల్ల రోసి రెడ్డి మండల కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చేకూరి వెంకటేశ్వరరావు మండల ఉపాధ్యక్షుడు దూసరి శేషగిరి మండల సెక్రెటరీ అశోకు, నరసింహ, సిహెచ్ అంజిబాబు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు




**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** దివంగత మాజీ ఉప ప్రధాని,కేంద్రమంత్రి డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలు గుంటూరు నగరంలోని మార్కెట్ వద్ద ఘనంగా నిర్వహించారు.చర్వాక యువజన సంఘం అధ్యక్షుడు చిన్నం డేవిడ్ విలియమ్స్,భీమ్ సేన్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లపు నీలాంబరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఇరువురు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని డాక్టర్"బాబు జగజ్జీవన్ రావ్ ఆయన బ్రతికినంత కాలం దళితుల హక్కుల కోసం పోరాటం చేశారని తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్" బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల వలన నేను ఉప ప్రధాని అయ్యానని,రైల్వే మినిస్టర్,కేంద్ర మంత్రి పదవులు అంబేద్కర్ పెట్టిన భిక్ష అని గతంలో ఆయన అనేక సమావేశాల్లో చెప్పడం జరిగిందన్నారు. అలాగే అధికారం ఉంటే బలహీనజాతులు బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్సిరాం అనేక సందర్భాల్లో తెలియజేశారు. సామాన్య ఉపాధ్యాయురాలు అయినటువంటి మాయావతిని నాలుగు సార్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన ఘనత స్వర్గీయ కాన్షీరామ్ కు దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో దళితులు,బహుజనులు ఏకతాటిపై నిల్చుని రాజ్యాన్ని స్థాపించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుక్క దేవరాజు, మాదాసు విజయరాజు, గిరిధర్ గోమాంగు, రావినూతల కమల్ కుమారి,భీమ్ భారత్ నగర కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ల బాలుడి మెడ కొరికేసిన శునకం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** వీధికుక్క దాడిలో గోపి (4) అనే బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన గుంటూరు జిల్లా స్వర్ణభారతి నగర్‌లో చోటు చేసుకుంది. బాలుడి మెడను శునకం కొరికేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## 'బీసీ సమరభేరి" గోడ పత్రిక ఆవిష్కరణ..



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ మహాత్మా జ్యోతి రావు ఫూలే జయంతి పురస్కరించుకొని బీసీ లకు అన్ని రంగాల్లో 52శాతం రిజర్వేషన్స్ కలిపించాలని కోరుతూ బీఎస్పీ తలపెట్టిన ఛలో గుంటూరు" కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని కోరుచు ఈ రోజు స్థానిక లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది, కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ వరగాని ఏడుకొండలు, గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ కూరపాటి సుబ్బారావు,జిల్లాలోని నియోజకవర్గాల నాయకులు మాణికుమారి,తెనాలి ప్రకాష్, బాబురావు, వాసు, మరియు నాయకులు ప్రేమరాజు, రవితేజ, అహ్మద్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శోభాయాత్రలో పాల్గొన్న డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పాల్గొన్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి ఐలాండ్ సెంటర్ వరకు, ఐలాండ్ సెంటర్ నుండి వ్యవసాయ యార్డు వరకు, వ్యవసాయ యార్డు నుండి ఓవర్ బ్రిడ్జి వరకు శోభాయాత్ర ఘనంగా జరిగింది. జైశ్రీరామ్ అనే నినాదంతో పిడుగురాళ్ల పట్టణం మారుమోగింది. శోభాయాత్రకు పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పోలీసులు ఈ క్రమంలో నిఘా భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. శోభాయాత్ర సందర్భంగా సిఐ వెంకట్రావు పోలీస్ సిబ్బందికి భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. శోభాయాత్ర పగడబంది ఏర్పాట్లు తో ఘనంగా విజయవంతంగా జరిగింది.

## వినుకొండ రైల్వే స్టేషన్ ఆవరణలో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ రైల్వే స్టేషన్ ఆవరణలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కనులు పండగగా మానవ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా సీతా రాముల ఉత్సవా విగ్రహాలని పట్టణంలో ఊరేగించి మధ్యాహ్నం కళ్యాణం నిర్వహించారు అనంతరం భారీ అన్నసంతర్పణ కార్యక్రమం మానవ సేవా సంఘం కార్యదర్శి భవాని శంకర్ అధ్యక్షులు పీవీ సురేష్ వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా హిందువులు ముస్లింలు క్రిస్టియన్లు ఎంతో సోదర భావంతో రైల్వే స్టేషన్ ఆవరణలో కళ్యాణ మహోత్సవం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు మాకు ఎంతో ఆనందంగా ఉందని వారి అన్నారు ఈ కార్యక్రమంలో జడ వెంకట్రావు రమణయ్య కొండలు ప్రసాద్ రాజా జానీ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శావల్యాపురం మేజర్ న్యూస్ :** శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామంలో బిజెపి నాయకులు సూరా బత్తుని సుబ్బారావు ఆధ్వర్యంలో భారతీయజనతా పార్టీ జెండాను పల్నాడు జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీ మరియు ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ అయినామేడం రమేష్ జెండాను ఆవిష్కరించారు అనంతరం రమేష్ మాట్లాడుతూ ఈ దేశంలో మొదట జన సంఘం ఉన్న పార్టీ అంచెలంచెలుగా ఎదిగి భారతీయ జనతా పార్టీగా రూపొందించుకుంది జన సంఘం ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో రెండు అసెంబ్లీ సీట్లు గెలుచుకోవడం జరిగిందని అన్నారు భారతీయ జనతా పార్టీ వేదల సంక్షేమం కోసం బడుగు బలహీన వర్గాల ఆసియాల కోసం పోరాడుతుందని రమేష్ అన్నారు ఈ సందర్భంగా స్వీట్లు లడ్డు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో సురాబత్తుని సుబ్బారావు తో పాటు బూత్ కమిటీ అధ్యక్షుడు కాకుమారి నాగేశ్వరరావు కోక శ్రీనివాసరావు గట్టుపల్లి సుబ్బారావు ఎంటర్లపల్లి శ్రీనివాసరావు షేక్ మొత్తం సాహెబ్ కొల్లి కోటేశ్వరరావు వీరమాస్ కోటేశ్వరరావు బోయపాటి ఆదినారాయణ చింతకుంట పని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం అందరికీ ఆనందాన్ని పంచుతుంది



**గుంటూరు మేజర్ న్యూస్ :** మన భారతదేశంలో యుగ యుగాల నుంచి మన దేశం సనాతన ధర్మం వలన ప్రతి ఒక్కరు ఎంతో ఆనందంతో కలిసిమెలిసి, కులాలకు వర్గాలకు అతీతంగా జీవించడం జరిగింది. కానీ విదేశీ మతాల దురాక్రమణ వలన మన దేశం దోపిడికి గురై మన సంస్కృతి సంప్రదాయాలు మన చేతులారా నాశనం చేశారు. ఈ మెకాలే సిద్ధాంతం వలన విదేశీ సంస్కృతి మన మెదడులోకి వెళ్లి మన సంస్కృతి సంప్రదాయాలకు ఈ తరం యువత దూరంగా జరిగింది. దానిలో భాగంగా శ్రీరామ ఉత్సవ సమితి అన్ని దేవాలయాలను కలుపుతూ దేవాలయాలు సంస్కృతి ఐక్యతను నగరంలో ఉన్నటువంటి పౌరులందరూ పాటించేలా.. దానిని ముందుకు తీసుకుని వెళ్లేలా భవిష్యత్తులో మన తరం వాళ్లకి రాముని ఆదర్శాలు, ఐక్యతను, శ్రీరామ పరిపాలన నగరంలో ఉన్నటువంటి ప్రజలందరూ తెలియ చెప్పాలని ఈ శోభాయాత్రని నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా ఆదివారం నగరం లో అంగరంగ వైభవంగా ఒక 50 వేల మంది తో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అన్ని ప్రాంతాలవారీగా అన్ని దేవాలయాల కమిటీలను కలుపుతూ కులాలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకుంటూ రథయాత్ర నిర్వహించారు. గుంటూరు నగర ప్రజలు అందరూ కలిసి ఐక్యతతో కలిసిమెలిసి అంగరంగ వైభవంగా శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యం లో నిర్వహించడం , దీనిలో లోకేష్ గుప్తా, చల్లా బ్రహ్మ రెడ్డి, వేణుగోపాల్ , అడపా ఫణీంద్ర,సాయి, లక్ష్మి రామానుజదాశి, ప్రవీణ్, శ్రీనివాస్,రామరాజు, సంజీవ్,జానకి రామ్ శ్రీ కమలానంద భారతీ స్వామీజీ , శ్రీ శివస్వామి జి,గజల్ శ్రీనివాస్, నగరంలో వున్న అన్ని సంఘాల నాయకులు ,పార్టీల నాయకులు కూడా పాల్గొన్నారు .

# 'శ్రీకృష్ణ' రాకతో శ్రీరాముడి కళ్యాణానికి శోభ



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో వేంచేసి యున్న శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మండలి చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపం నందు శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకొని పట్టాభిరాముని కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథులుగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట జమిందార్ రామకృష్ణ కొండలరావు బహదూర్ హాజరయ్యారు. నాగసరపు సుబ్బరాయ గుప్తా కుటుంబం వారికి స్వాగతం పలికారు. ముందుగా వేదపండితులు ఆధ్వర్యంలో స్వామి వార్లకు విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు. పట్టువస్త్రాలు, పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. సీతారాముల కళ్యాణాన్ని మేళతాళాలు, మంగళ వాయిద్యాలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఎంపీ పూజా క్రతువుల్లో పాల్గొని, కాయకర్పూరం సమర్పించారు. పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, జనసేన పార్టీ ఇన్చార్జి సయ్యద్ జిలాని, అధికార ప్రతినిధి షేక్ అష్రఫ్, పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ చైర్మన్ వనమా సాంబశివరావు, నరసరావుపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ పాల్గొన్నారు.

### శ్రీరామ నవమి వేడుకలకు హాజరైన ఎంపీ

# ఉచిత బస్సుకు వేళాయే.. ఏపీకి కేంద్రం వరం!



**గుంటూరు, మేజర్ న్యూస్ :** అయితే.. విద్యుత్ బస్సుల రాకతో మహిళలకు ఇచ్చిన ఫ్రీబస్సు హామీపై మరోసారి చర్చ సాగుతోంది. ప్రస్తుతం కేంద్రం నుంచి వస్తున్న బస్సులను ఉచిత బస్సుల కోసమే వినియోగించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏపీలో టీడీపీ అధినేత చంద్రబాబు గత ఏడాది ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైంది.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. దీనిని ప్రారంభించేందుకు ఇప్పటికే రెండు ముహూర్తాలు పెట్టుకున్నా.. అవి సక్సెస్ కాలేదు. అయితే.. ఇప్పుడు తాజాగా.. దీనికి సంబంధించిన కీలక అప్డేట్ తెరమీదికి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుంచి విద్యుత్ తో నడిచే ఎలక్ట్రిక్ బస్సులు ఏపీకి రానున్నాయి. ఏకంగా.. 750 బస్సులను కేంద్రం ఏపీకి పంపుతోంది. త్వరలోనే ఇవి ఏపీకి చేరుకుంటాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వీటిని సీఎం చంద్రబాబు ప్రారంభించి.. ఆయా జిల్లాలకు పంపించనున్నారు.అయితే.. విద్యుత్ బస్సుల రాకతో మహిళలకు ఇచ్చిన ఫ్రీబస్సు హామీపై మరోసారి చర్చ సాగుతోంది. ప్రస్తుతం కేంద్రం నుంచి వస్తున్న బస్సులను ఉచిత బస్సుల కోసమే వినియోగించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న సాధారణ బస్సులను ఉచితానికి వినియోగిస్తే.. డీజిల్ ఖర్చులు పెరిగిపోతున్నాయి. దీనివల్ల నెల నెల ప్రభుత్వంపై 350 కోట్ల రూపాయలకు పైగానే భారం పెరిగే అవకాశం ఉంది. దీంతో ఇప్పుడు కొత్తగా వస్తున్న విద్యుత్ బస్సులను ఉచిత బస్సులకు కేటాయించే అవకాశం ఉందని అంటున్నారు. దీనివల్ల ఖర్చు తగ్గుతుందన్న అంచనా కూడా ఉంది. ఎలక్ట్రిక్ బస్సుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా.. విద్యుత్ చార్జింగ్ పాయింట్లను సోలార్‌తో ఏర్పాటు చేయనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే కేంద్రం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకాన్ని రాష్ట్రం అందిపుచ్చుకుంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ ద్వారా.. పాయింట్లను ఎంపిక చేసి.. భారీ ఎత్తున సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి.. వాటి ద్వారా ఉచిత బస్సులకు విద్యుత్ వినియోగిస్తే.. ప్రభుత్వంపై కేవలం 20 - 30 కోట్ల రూపాయల భారం మాత్రమే పడే అవకాశం ఉంటుంది. తద్వారా.. అటు.. సర్కారు ఇచ్చిన హామీతోపాటు ఇటు భారం కూడా తగ్గుతుందని అంటున్నారు అధికారులు. ఇక, కేంద్రం మొత్తం 10 వేల ఎలక్ట్రిక్ బస్సులను దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు అందిస్తుండగా.. ఒక్క ఏపీకి మాత్రమే 750 బస్సులు రానున్నాయి.

# వెల్దుర్తిలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం




**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** పవిత్ర శ్రీరామ నవమిని పురస్కరించుకుని వెల్దుర్తి గ్రామంలో ఆదివారం శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తుల సందడి, శ్రద్ధాభక్తులతో కళకళలాడిన ఆలయ పరిసరాలు నిజమైన దేవతా వైభవానికి నిదర్శనంగా నిలిచాయి. ఈ మహోత్సవంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి శోభరాణి పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎమ్మెల్యే నివాసం నుంచి కళ్యాణ పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా ప్రారంభమై, గ్రామ పురవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుంది. ఆలయంలో వేంచేసి ఉన్న సీతా సమేత రామచంద్రమూర్తులకు ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జూలకంటి దంపతులు స్వయంగా మండపానికి స్వామివారి ప్రతిమలను తీసుకువెళ్లి, జగన్నాథుడి కళ్యాణ మహోత్సవాన్ని ఆగమానుసారం వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల ఫ్లెక్సీలు, పూల తోరణాలతో అలంకరించారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఎమ్మెల్యే మరియు వారి కుటుంబ సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తి, భవ్యం, ఆనందంతో నిండిన ఈ వేడుక వెల్దుర్తి ప్రజలకు మరిచిపోలేని ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.

# ఆక్వారంగాన్ని ఆదుకోండి.. కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు లేఖ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు సీఎం చంద్రబాబు లేఖ రాశారు. అమెరికా సుంకాలతో నష్టపోతున్న ఆక్వారంగాన్ని ఆదుకోవాలని, సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా యూఎస్ ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరారు. ఏపీ జీడీపీలో మత్స్యరంగం కీలకంగా ఉందన్న చంద్రబాబు.. సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా ఉండాలని కోరారు. భారత్‌పై అమెరికా 27శాతం సుంకం విధింపు వల్ల ఆక్వారంగానికి నష్టమని పేర్కొన్నారు. అధిక సుంకాల వల్ల మన ఆర్డర్లను ఇతర దేశాలు రద్దు చేసుకుంటున్నాయని, ఏపీ శీతల గిడ్డంగుల్లోనూ నిల్వ కోసం స్థలం లేదని, ఆక్వా రైతులు గందరగోళంలో ఉన్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# అమల్లోకి వచ్చిన మెడిసిన్స్ కొత్త ధరలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



కేంద్రం ప్రభుత్వం నూతన ఆర్థిక సంవత్సరంలో మెడిసిన్ ధరలు అమాంతం పెంచేసింది. కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ ఔషధ ధరల అథారిటీ 900 పైగా రకాల మెడిసిన్ ధరలను సవరించింది. పెరిగిన ధరలు ఏప్రిల్ 1వ తేదీ నుంచే అమల్లోకి రానున్నాయని జాతీయ ఔషధ ధరల అథారిటీ (ఎన్‌పిపిఏ) స్పష్టం చేసింది. గుండె సంబంధిత, డయాబెటిస్, క్రిటికల్ ఇన్ఫెక్షన్లకు సంబంధించిన మెడిసిన్లపై సైతం గరిష్టంగా 1.74 శాతం వరకు ధరలు పెరిగాయి. గత ఏడాదిలో పోలిస్తే ఈ సంవత్సరం డబ్ల్యూ పి ఐ 0.00551 శాతం అధికంగా ఉంది.

**చట్ట ప్రకారం ప్రతి ఏడాది మెడిసిన ధరల సవరణ**

ప్రతి సంవత్సరం టోకు ధరల సూచిక డబ్ల్యూపిఐ ఆధారంగా ఎన్ పి పి ఏ అవసరమైన ఔషధాల ధరలను సవరిస్తుంటుంది. ‘ ఔషధాల (ధరల నియంత్రణ) చట్టం 2013 (డిపిసిఓ 2013) నిబంధనల ప్రకారం.. షెడ్యూల్ చేసిన ఔషధాల ధరలు హోల్సేల్ ధరల సూచిక (డబ్ల్యూ పి ఐ) ఆధారంగా ఏటా సవరిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఔషధాల ధరలు 0.00551 శాతం పెరిగాయి. ఇది వార్షిక మార్పు ఆధారంగా ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. ఔషధాల ధరల నియంత్రణ చట్టం డిపిసిఓ 2013 యొక్క పేరా 2(1)(యు)లో పేర్కొన్న విధంగా ఎన్.పీపీఏ కొత్త ఔషధాల రిటైల్ ధరను కూడా నిర్ణయిస్తుందని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ వెల్లడించారు.

**ఔషధ ధరల నియంత్రణ సంస్థ..**

2023లో ఇదే సమయంలో 2024 సంవత్సరంతో పోల్చితే డబ్ల్యూపిఐలో వార్షిక మార్పు (ం) 1.74028 శాతం వరకు పెరిగిందని ఓ ప్రకటనలో తెలిపింది. నొప్పి నివారణ మెడిసిన్ డైక్లోఫెనాక్ టాబ్లెట్ రూ.2.09 సీలింగ్ ధరను కలిగి ఉంది. ఇబుప్రోఫెన్ టాబ్లెట్లు దాని 200 మిల్లీగ్రామ్ రూ.0.72, 400 ఎంజి డోసేజ్ రూ.1.22 ధర అయింది. యాంటీబయాటిక్ కోసం వాడే అజిత్రోమైసిన్ 250 ఎంజీకి 11.87 రూపాయలు, 500 ఎంజీ గ్రాముల డోసెజ్ ట్యాబ్లెట్ కు రూ.23.98 అయింది.

**ఏది ఎంత కాస్ట్లీ అవుతోంది..**
**కొన్ని ముఖ్యమైన మెడిసిన్**

– అమోక్సిసిలిన్, క్లావులానిక్ యాసిడ్ కలిగిన డ్రై సిరప్ ధర ఒక్క ఎంఎల్కు రూ2.09 గా నిర్ణయించారు.

– డైక్లోఫెనాక్ (పెయిన్ కిల్లర్) టాబ్లెట్కు గరిష్ట ధర రూ.2.09 అయింది.

– ఇబుప్రోఫెన్ (పెయిన్ కిల్లర్): 200 ఎంజి: టాబ్లెట్కు రూ.0.72, 400 ఎంజి టాబ్లెట్కు రూ.1.22.

– డయాబెటిస్ మందులు (డపాగ్లిఫ్లోజిన్ - మెట్ఫార్మిన్ హైడ్రోక్లోరైడ్ - గ్లిమెపిరైడ్) టాబ్లెట్కు రూ.12.74.

– ఎసిక్లోవిర్ (యాంటీవైరల్) టాబ్లెట్ 200 ఎంజి: టాబ్లెట్ ధర రూ.7.74, 400 ఎంజి: టాబ్లెట్కు రూ.13.90.

– హైడ్రాక్సీక్లోరోక్విన్ (యాంటీమలేరియల్): 200 ఎంజి టాబ్లెట్కు రూ.6.47, 400 ఎంజి టాబ్లెట్కు రూ.14.04.

జ్వరం, చెవి, కంటి, ముక్కు, అనస్తీషియా, గుండె, డయాబెటిస్, విటమిన్ టాబ్లెట్ల ధరలు పెరిగాయి. బేర్ మెటల్ స్టెంట్లపై గరిష్ట ధరను రూ. 10,692.69కి సవరించగా.. బయోరిసోర్బబుల్ వాస్కులర్ స్కాఫోల్డ్ (వివిఎస్)/బయోడిగ్రేడబుల్ స్టెంట్, డ్రగ్-ఎలుటింగ్ స్టెంట్ ధర రూ. 38,933.14గా ఫిక్స్ చేశారు.

డబ్ల్యూపిఐ ఆధారంగా ఔషధ తయారీ దారులు ప్రతి ఏడాది గరిష్ట రిటైల్ ధరలను పెంచుకునే అవకాశం ఉంటుంది. ఇందుకోసం వీరు కేంద్రం నుంచి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎన్ పి పి ఏ టోకు ధరల సూచిక (డబ్ల్యూ పి ఐ) ఆధారంగా ప్రతి సంవత్సరం అవసరమైన మెడిసిన్ ఉత్పత్తుల ధరలను సవరిస్తుంది. ఈసారి 900 కు పైగా మెడిసిన్ ధరల్ని సవరించారు.

## కిరాణ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి సందర్భంగా పిడుగురాళ్ల పట్టణం, జానపాడు రోడ్డులోని శ్రీ వాసవి కళ్యాణ మండపం వద్ద కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. అనంతరం పిడుగురాళ్ల పట్టణంలోని ఐల్యాండ్ సెంటర్‌లో ప్యాడి, కాటన్ అండ్ ఆయిల్ బ్రోకర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## టూ వీలర్ వాహనదారులపై జూలు విప్పిన వినుకొండ పోలీసులు




**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలో ఈరోజు పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వినుకొండ రూరల్ సీఐ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఈరోజు పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్, మరియు మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేని టూవీలర్ వాహనాలు, త్రిబుల్ రైడింగ్, సరైన పత్రాలు లేని 2 వీలర్ వాహనాలు, నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలు, మొత్తం 40 బైకులు సీట్ చేయడం జరిగింది అందులో నాలుగు టూవీలర్ వాహనాలు డ్రంక్ అండ్ డ్రైవ్ కింద పట్టుబడ్డాయి సెలవులలో తల్లిదండ్రులు ఎవరు కూడా మైనర్ పిల్లలకు టు వీలర్ వాహనాలు ఇవ్వకూడదు ఒకవేళ ఇచ్చిన యెడల వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయబడును అని వినుకొండ పట్టణ ఎస్ఐ సమీర్ భాష,,ఎస్సై సత్యనారాయణ,, తెలియజేశారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ లో స్పెషల్ టీం వారి సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తెనపల్లిలో వైభవంగా సీతారాముల కళ్యాణం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని గడియారం వద్ద ఉన్న కోదండ రామాలయం లో సీతారాముల కళ్యాణం వైభోగంగా జరిగింది. ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సీతారాములు కళ్యాణ మహోత్సవం కనుల పండగ జరిగింది. వేలాదిగా భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో దేవాలయానికి పోటెత్తారు. కళ్యాణ అనంతరం భక్తులకు పానకం, వడపప్పు, పులిహోరాలు పంపిణీ చేశారు.





# మా అబ్బాయి కలెక్టర్ మా అమ్మాయి డాక్టర్... మరి మీ పిల్లలు..?



**బిడ్డల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పడే కష్టం అంతా ఇంతా కాదు. వారు ఏది అడిగితే అది ఇస్తారు. ఇలాంటి దశలో తాము పడిన కష్టానికి కూడబెట్టిన ధనానికి కొనసాగింపుగా బిడ్డలుంటే పరవాలేదు. కాని వారు అనుకున్నట్లుగా వారి బిడ్డలు అలాంటి అంచనాలను అందుకోలేక పోతే పరిణామాలు వేరుగా ఉంటాయి...**

వయసు నలభై ఐదు లేదా యాభై ఏళ్ళు వచ్చేసరికి కడుపున పుట్టిన వాళ్ళు డిగ్రీలు పూర్తి చేసుకొనే దశలో ఉంటారు. తినో, తినకో కాలంతో పాటు పరుగెత్తి కూడబెట్టిన ఆస్తులకు కాపలాగా ఉంటూ, బిడ్డలను ఒక లెవల్‌లో చూడాలని తల్లిదండ్రులు ఆతృత పడుతుంటారు. ఈ ఆతృతలో తమ ఆరోగ్యాల గురించి అస్సలు పట్టించుకోరు. బిపి, షుగర్‌ను చేదోడు వాదోడుగా తీసుకొని ఖాదర్‌వలి డైట్ అంటూ చిక్కి శల్యమయిపోతారు. ఇలాంటి దశలో తాము పడిన కష్టానికి కూడబెట్టిన ధనానికి కొనసాగింపుగా బిడ్డలుంటే పరవాలేదు. కాని తాము అనుకున్నట్లుగా తమ బిడ్డలు అలాంటి అంచనాలను అందుకోలేకపోతే వచ్చే కసి, మానసిక రోగులుగా మార్చేస్తుంది. మావాడు కలెక్టర్ అవుతాడని సివిల్స్ చదివించాను, నా బిడ్డ డాక్టర్ అవ్వాలని కలలు కన్నాను కానీ కలలు కల్లలయ్యాయి.. అంటూ రోదిస్తూ, పక్కవారి బిడ్డలతో పోల్చుకుంటూ అంతరంగంలో దిగులుపడి, దిగులుతో కొన్నాళ్ళకు రాజీపడిక, ఆనక అనంత లోకాలకు వెళ్ళిపోతారు.

బిడ్డల కోసం తల్లిదండ్రులు పడే కష్టాలు అంతా ఇంతా కాదు. ఏది అడిగితే అది ఇస్తారు. ఒక రవ్వ ఎక్కువే ఇస్తారు. తమ రూపాలను తమ బిడ్డల్లో చూసుకొని మురిసిపోతారు. పదిమందిలో కలిసినపుడు నా బిడ్డ ఇది, ఇంత గొప్ప, మరి మీ బిడ్డ పురోగతి ఏమిటి? అని ఆశ్చర్యంగా ఎదుటివారు అడిగినపుడు నా బిడ్డ కూడా మీ బిడ్డలానే, అంటూ అబద్ధం చెప్పవలసిన పరిస్థితి కొందరిది. ఐతే ఏ పేరుగల బిడ్డలు ఎవరి కడుపున పుట్టాలన్నది బ్రహ్మ లిఖితం. పుట్టగానే వీరు కలెక్టర్లవుతారు, ఇంజనీర్ అవుతారు అనేది ముఖంపై ముద్ర రూపంలో రాసి ఉండదు. వారిని కాలగతిలో మలచుకోవాలి.

ఈ మలుపు దగ్గరే చాలామంది తల్లిదండ్రులు విఫలమవుతుంటారు. తండ్రి గొప్ప గవర్నమెంట్ హోదాలో ఉండొచ్చు. కానీ బిడ్డలు మాత్రం దేనికీ పనికిరాకుండా పోతారు. మీరు ప్రిన్సిపల్ కదా! మీ పిల్లలు సివిల్స్ లెవల్‌లో ఉండి ఉంటారు' అని ఎదుటివారు అంటున్నపుడు అలాంటి ఒక స్థితిలో ఏమి చెప్పాలో తెలియక రాని నవ్వుని పులుముకొని ఆనక రాత్రంతా ఆలోచించి తలనొప్పి తెచ్చుకొనే తల్లిదండ్రులు కొంతమంది.

ఫలానా వారి పిల్లలు సాఫ్ట్‌వేర్‌లో టాప్ పొజిషన్‌లో ఉన్నారట. పర్ ఏనమ్ కోటిన్నరట.. అన్న మాట మన చెవుల్లో పడగానే మనసు మన పిల్లల వద్దకు వెళ్ళిపోతుంది. ఏంటి? నేను ఎంతో ఖర్చుపెట్టి చదివించాను. కోర్సులు నేర్పించాను. కాని నా బిడ్డలేంటి ఈ చిన్నచిన్న ఉద్యోగాలేంటి? అన్న బాధ ముల్లులా గుచ్చుకుంటుంది. కరక్టే, కానీ తెలిసిన ఒక టీచర్ కుమార్తె చెప్పకుండా ప్రేమ పెళ్ళి చేసుకొని వెళ్ళిపోయింది. టీచర్ కాబట్టి పదిమందికి పాఠం చెప్పే వాడిని కాబట్టి, పదిమందితో చెప్పించుకోలేను కాబట్టి అంటూ ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. పాపం వారి ఫ్యామిలీ మిగిలిన పిల్లలు దిక్కులు పిక్కటిల్లేలా ఏడిచారు.

పిల్లలు ఒక వయసుకి వచ్చేసరికి ఈ స్థితి తల్లిదండ్రులకి పెద్ద టాస్క్ అవుతుంది. వారి జీవితాలు సెటిల్ చేయాలన్నది పెద్ద పరీక్ష. తల్లిదండ్రులు గీసిన ప్లాన్ ప్రకారం పిల్లలు వస్తే పరవాలేదు. అటూ ఇటూ అయిందా!? ఇక



మీరు ఖర్చు పెట్టింది పెట్టుబడి అనుకుంటే ఎలా? ఎకనామిక్స్‌లో ఒక సూత్రం ఉంటుంది. పెట్టుబడికి లాభం రావాలి. అయితే మనం పెట్టుబడి పెట్టింది సంస్థ కాదుగా. మన బిడ్డ చదువుకి. ఏనంకి కోటిన్నర సంపాదన అనే కాన్సెప్ట్ ఆలోచిస్తున్నాము గాని, నా బిడ్డ మంచోడు, నాకు రోజూ ఫోన్ చేసి యోగక్షేమాలు అడుగుతాడు. ప్రతి పండగకి ఇంటికి వస్తాడు, హెల్త్‌బాగాలేకపోతే ఆసుపత్రికి తీసుకెళ్ళే వరకు నిద్ర పోడు అని ఆలోచించం.

ఈ మధ్యన ఎవరైనా చాలా రోజులకి సొంతూరు వెళితే, ఏంటి బాగా సంపాదించావట! అని అడుగుతున్నారు తప్ప నీవు ఎలా ఉన్నావు? నీ హెల్త్ ఎలా ఉంది? నువ్వు బాగానే ఉన్నావుగా, పిల్లలు, భార్య బాగానే ఉన్నారుగా? అని అడగరు. ఎందుకంటే, కళ్ళనిండా కాసులు కనపడాలన్న ఆతృత వారిని ఇలా అడిగిస్తుంది. మొన్న నాకు ఫ్యామిలీలో రోజూ యుద్ధమే. దీని ఫలితం విజయం కాదు, వీరస్వర్గమవుతుంది.

బిడ్డలను కన్నాం గాని జాతకాలను కాదనేది మనందరికీ తెలుసు. నాకు తెలిసి పదో తరగతి లేదా ఇంటర్ వరకు కనక బిడ్డలకు జాగర్తగా మంచి స్టాండర్డ్ బేస్‌తో చదువులో కనక చేయగలిగితే ఆనక వాళ్ళ అభివృద్ధి అకాశమంత ఉంటుంది. ఇది నిజం. సరిగ్గా ఇదే సమయంలో మనం ఆర్థికంగా సెటిల్ అయి ఉంటే పరవాలేదు. లేదా మన బతుకు మనం వెదుక్కుంటున్నపుడు బిడ్డలపై ఎక్కడ దృష్టి పెడతాము? పెట్టలేము. ఒకవేళ సెటిల్ అయి ఉండి కూడా పిల్లలపై దృష్టి పెట్టని తల్లిదండ్రులెందరో? కారణం వాళ్ళు సంపాదన అనే మాయలో పడి సంపాదించి, సంపాదించి బిడ్డలను సన్నాసులుగా మార్చేస్తారు.

**తల్లిదండ్రులు బిడ్డల కొరకు ఆస్తులు సంపాదించాల్సిందే. కానీ 'పళ్ళ'రసం తాగుతూ కడుపు కాల్చుకోవాల్సిన అవసరం లేదు. మీరు ఆస్తులు సంపాదిస్తే వారేం చేస్తారు?** కూర్చొని తింటారా? సోమరులవుతారా? ఈ రెండూ కూడా ఖచ్చితంగా జరుగుతాయి. బిడ్డలను కూడా కొంచెం కష్టపెట్టండి. కష్టపడనివ్వండి, నేర్చుకోనివ్వండి. బాధ్యత అనేది బిడ్డలకి మనం నేర్పితే రాదు, కాలం నేర్పుతుంది. రకరకాల మనుషులు నేర్పుతారు. తల్లిదండ్రులుగా మనం ఒక అంచనా మాత్రమే వేయగలం.

కొన్ని కుటుంబాల్లో చూడండి.. తండ్రి తాగుబోతు అయి ఉంటాడు. సన్నాసి అయిఉంటాడు. కానీ వారి బిడ్డలు మంచి మంచి హై జాబ్స్‌లో ఉంటారు. మరి ఇక్కడేం జరిగింది? అంటే తల్లి తన బిడ్డలను భర్త నుండి కాపాడుకొని ఆ ఛాయ పడకుండా జాగర్తపడి జాగర్తగా పెంచి ప్రయోజకులను చేసింది. బిడ్డల కొరకు తల్లిదండ్రులు ఇరువురూ కష్టపడవలసినదే. నేను జాబ్ చేస్తున్నా, నీవు ఇంటివద్దనే ఉంటున్నావుగా, చూసుకోనక్కరలేదా అని గదమాయించాల్సిన అవసరం లేదు.

పిల్లల కొరకు ఒకవేళ మనం ఎంతో కష్టపడి త్యాగాలు చేసినప్పటికినీ వాళ్ళు ప్రయోజకులు కాలేదనుకోండి, కర్మ సిద్ధాంతాన్ని నమ్ముకోవటమే. అంతకు మించి బాధపడి కళ్ళనీళ్ళు పెట్టుకుంటే మన రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది మనం తొందరగా టపా కట్టేస్తాం. గత జన్మలో శత్రువులు ఈ జన్మలో బిడ్డలుగా పుడతారని ఎక్కడో చదివాను. అది నిజమో కాదో తెలియదు కానీ మనం మన బిడ్డలపట్ల లేదా మన బిడ్డలు మన పట్ల శత్రుత్వం పెట్టుకుంటే అంతకన్నా నరకం ఇంకోటి ఉండదు. "ఏంటి జాబ్ చేయడం లేదా? ఖాళీగా ఉన్నారా? అని ఒక తండ్రిని అడిగితే, లేదూ.. పిల్లలను పెంచుతున్నాను" అన్నాడట ఆ తండ్రి.

**కనుక మనమే ఒక మెట్టు తగ్గితే మానసిక ప్రశాంతత ఉంటుందేమో చూడండి. నేనంటాను చివరగా, మన బిడ్డలను కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీయర్‌లు అవ్వకపోయినా పరవాలేదు. సమాజానికి హాని చేయకుండా మన కళ్ళ ముందుండి మనలను బాగా చూసుకుంటే చాలు. సమాజానికి చెడు చేయకుండా ఉంటే చాలు.**



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

---



# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



### ఆఫ్రికా ఖండం

- రెండవ అతిపెద్ద ఖండం.
- 35° దక్షిణ అక్షాంశాల నుండి 37°ల ఉత్తర అక్షాంశాల మధ్య మరియు 24° ల పశ్చిమ రేఖాంశం నుండి 58°ల తూర్పు రేఖాంశాల మధ్య విస్తరించి ఉన్నది.
- భూ విస్తీర్ణంలో 20%ని కలిగి ఉంది.
- మొత్తం దేశాల సంఖ్య 54.
- భారతదేశం కన్నా 9 రెట్లు పెద్దది.
- 19వ శతాబ్దం చివరి వరకు చీకటి ఖండంగా పరిగణించబడేది.
- నాలుగు అర్ధగోళాలలో విస్తరించి ఉన్న ఖండము.
- భూమధ్యరేఖ, కర్కటరేఖ, మకరరేఖ పోవుచున్న ఏకైక ఖండం.
- ప్రపంచంలో అతిపెద్ద ఎడారి - సహారా ఎడారి. (ఆఫ్రికా ఉత్తరభాగంలో ఉంది)
- ఆఫ్రికాలో ఎత్తైన శిఖరం కిలిమంజారో (5,895మీ.) ఇది టాంజానియాలో ఉంది. ఇది విలుప్త అగ్నిపర్వతం.
- రువెంజరో శిఖరం జైర్ దేశంలో ఉంది. దీనినే మౌంటైన్స్ ఆఫ్ ది మూన్ అని పిలుస్తారు.
- నేషన్ ఆఫ్ దౌజాన్డ్ హిల్స్‌గా పిలువబడేది - రువాండా.
- లవంగాల ద్వీపము - జాంజిబార్ (టాంజానియాలో ఉంది).
- విస్తీర్ణపరంగా ఆఫ్రికాలో అతిపెద్ద దేశం సూడాన్
- జనాభా పరంగా ఆఫ్రికాలో అతిపెద్ద దేశం - నైజీరియా
- సూయజ్ కాలువ ః మద్యధరా సముద్రాన్ని సూయజ్ భూ సంధి ద్వారా ఎర్ర సముద్రాన్ని మరియు సూయజ్ సింధు శాఖలో కలిపే కాలువ.
- పూర్తి పొడవు - 1172 కి.మీ.
- ఈ కాలువ వెంబడి ఉన్న సరస్సులు ః మంజాల, థిమ్సా, గేట్ బిట్టర్ లేక్, లిటిల్ బిట్టర్ లేక్.
- ట్సావా జాతీయ పార్కు గల దేశం - కెన్యా
- ఏడెన్ సింధు శాఖను ఎర్ర సముద్రపు ముఖ ద్వారంగా పిలుస్తారు.
- జిబ్రాల్టర్ జలసంధి - దీనిని మధ్యధరా సముద్రపు తాళపు చెవి అని పిలుస్తారు. (యూరప్‌ను ఆఫ్రికా నుండి వేరు చేస్తుంది).
- కెన్యా శిఖరం (5,200 మీ) - కెన్యాలో ఉంది. ఆఫ్రికాలో రెండవ ఎత్తైన శిఖరం.
- కేమరూన్ శిఖరం - ఆఫ్రికాలో అత్యంత తడి ప్రాంతం మరియు ఆఫ్రికాలో అతి ఎక్కువ వర్షపాతం సంభవించే ప్రాంతం.
- ఘనా దేశ తీరాన్ని గోల్డ్ కోస్ట్ అని పిలుస్తారు.
- బాబ్-ఎల్-మాండేబ్ జలసంధిని గేట్ వే ఆఫ్ టియర్స్ అని పిలుస్తారు.
- ఆఫ్రికాలోని ఒకే క్రియాశీలక అగ్ని పర్వతం కేమరున్ శిఖరం.
- మధ్యధరా శీతోష్ణస్థితి గల ఆఫ్రికా దేశాలు ః మొరాకో, ట్యునీషియా, ఆర్జీరియా, దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్,
- ప్రపంచంలో కెల్లా అతిపెద్ద పగులు లోయ ః తూర్పు ఆఫ్రికా పగులు లోయ 5,000 కి.మీ.
- దక్షిణాఫ్రికా భూభాగంలో పరివేష్ఠితమైన దేశం ః లెస్ థో



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

## కోదండ రాముని సేవలో ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం న్యూ పిడుగురాళ్ల (ఆర్అండ్ఆర్ సెంటర్) లో కొలువైన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందు నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యరపతినేని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముడు నేటి తరానికి ఆదర్శప్రాయుడన్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురం తండా నందు శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశవాత్ మల్లయ్య నాయక్, టిడిపి నాయకులు ఉప్పుతోళ్ల రామకృష్ణ ల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు,

# ఆదర్శ ప్రజా నాయకుడు నాదెండ్ల మనోహర్

### జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు మేజర్ న్యూస్:** విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే చేస్తూ ప్రజల హృదయాల్లో తన కంటూ ప్రత్యేక స్థానాన్ని పొందిన ఆదర్శ ప్రజా నాయకుడు నాదెండ్ల మనోహర్ అని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కొనియాడారు. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం శ్రీనివాసరావుతోటలోని గాజు గ్లాస్ దిమ్మె వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ రాజకీయాల్లో తను చేపట్టిన పదవులను ఎంతో బాధ్యతగా , ప్రజాభీష్టంగా నిర్వహించిన గొప్ప నేత నాదెండ్ల అంటూ కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా అసెంబ్లీని ఎంతో హుందాగా నడిపిన తీరు ప్రజాలెప్పటికీ మరచిపోరన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను , భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లటంలో నాదెండ్ల మనోహర్ ది కీలకపాత్ర అన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలను తూ చా తప్పకుండా పాటిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయటంలో నాదెండ్ల మనోహర్ కృషి అమూల్యమైనదన్నారు. రాజకీయ దురంధరుడుగా, అపర చాణుక్యుడిగా వినుతికెక్కిన నాదెండ్ల మనోహర్ పార్టీకి చేస్తున్న సేవలు నిరుపమానమని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా నాయకురాలు జూపూడి భవాని, జనసేన నగర కార్యదర్శి మెహబూబ్ బాషా, సరోజినీ, నందూరి స్వామి , స్టూడియో బాలాజీ, ఇల్లా శేషు, ఇల్లా శ్రీను , దాసరి రాము, పగిడిపోగు రమేష్, రాతంశెట్టి జగన్ , చిరంజీవి, లక్ష్మల బాషా , మంత్రి లోకేష్, ఆలా కాసులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శోభాయాత్ర.. వేల సంఖ్యలో హాజరైన భక్తులు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరం శ్రీరామ నామంతో పులకించింది. ఆదివారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా గుంటూరులో శోభాయాత్ర అంగరంగవైభంగా సాగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పాల్గొని, భక్తులతో మమేకమయ్యారు. ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. కార్యక్రమం పొడవునా ఎమ్మెల్యే నసీర్ భక్తులకు స్వయంగా మజ్జిగ, వాటర్ పంపిణీ చేశారు. తొలుత శోభాయాత్రలో శ్రీరాముని విగ్రహాన్ని అందంగా అలంకరించి, రథంపై ఊరేగించారు. భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి, భజనలు, కీర్తనలు చేస్తూ ఊరేగింపు వెంట సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ శ్రీరామ చంద్రుడు పరమ ధర్మమూర్తి అని, సత్యానికి ప్రతిరూపమని చెప్పారు. శ్రీరాముడు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన మార్గంలో నడుచుకోవాలని సూచించారు.

మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాలోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి – సెల్ : 9030880455
జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ – సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ – సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9381968453
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్ : 9392231959
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ – సెల్ : 80191 99991
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ – సెల్ : 9849134987
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ – సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ – సెల్ : 9989124898
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ – సెల్ : 8309237441
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ – సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ – సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ – సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.